

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్


RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 270 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 10-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


- అసెంబ్లీ సీట్లు 182కు, లోక్‌సభ 26కు పెరుగుతాయి - 2029 మే, జూన్ నెలల్లో ఎన్నికలు - 5 లక్షల మందితో ఖమ్మంలో రాహుల్ సభ - రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు




## ఈసారి 117 సీట్లు

**ఖమ్మం, జులై 10 (వన్‌నేషన్):** తెలంగాణ శాసనసభ ఎన్నికలు అందరూ అనుకుంటున్నట్లు 2028లో కాకుండా 2029 మే, జూన్ నెలల్లో జరగబోతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఎన్నికలు జరుగుతాయని, ఆ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెసే మరోసారి అధికారంలోకి రాబోతోందని జోస్యం చెప్పారు. ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కార్.... ఇదే వచ్చే ఎన్నికల్లో పార్టీ నినాదమని, కార్యకర్తలంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. పునర్విభజన తర్వాత లోక్‌సభ సీట్లు 17 నుంచి 26కు, అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు పెరుగుతాయని చెప్పారు. కాంగ్రెస్ 117 సీట్లలో గెలిచి తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంటుందని అన్నారు. లోకసభలోనూ 20 సీట్లు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దీన్ని సాధించడం కోసం రోజుకు 18 గంటలు మంత్రులంతా పని చేస్తామని, కార్యకర్తలు కూడా ఇదే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కల్వకుంట్ల కౌరవ వంశాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి తప్పించి, పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించొద్దని కోరారు. 2023లో ఖమ్మంలో రాహుల్ సభ తర్వాత గాంధీభవన్‌లో తనను కలిసిన జర్నలిస్టులకు కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని చెప్పానన్నారు. ఉప ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాని కాంగ్రెస్ అధికారంలోకి ఏం వస్తుందని వారు ప్రశ్నించగా, తను కాంగ్రెస్ సాధించే సీట్లు చిట్టీపై రాసి, సీల్డ్ కవర్లో పెట్టుకోండి, డిసెంబర్‌లో తెరవండని చెప్పానని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ 65, సీపీఐ 1, బీజేపీ 8-9, ఎంఐఎం 6-7 గెలుస్తాయనీ మిగిలినవి మాత్రమే కేసీఆర్ భజనపరులు గెలుస్తారని నాడు చెప్పానని, డిసెంబరు 2023 ఫలితాలు అదే విధంగా వచ్చాయని చెప్పారు. మోదీ కుయుక్తులతో

3లో

- భావ వ్యక్తీకరణ సరే.. దూషణలకు దిగేవారికి చెక్ - రూ.1008 కోట్లతో గూగుల్ వేర్‌హౌస్ నిర్మాణానికి ఓకే - సంక్షేమ గురుకుల విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ, నీట్ పరీక్షలకు కోచింగ్ - రాష్ట్రంలో 3 ఎక్స్‌లెన్స్ సెంటర్లు.. రాజధానిలో భూ యజమానులకు కౌలు పెంపు - 7 గ్రామాల రైతులకు లక్షన్నర రుణమాఫీ.. రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు




## చట్టంతో కట్టడి

**అమరావతి, జులై 10 (వన్‌నేషన్):** సోషల్ మీడియా దుర్వినియోగానికి చెక్ పెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే సహించొద్దని క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇతర రాష్ట్రాలు, అభివృద్ధి చెందిన దేశాలు దీనిపై అమలుచేస్తున్న చట్టాలు, విధానాలు, నియంత్రణ వ్యవస్థలపై సమగ్ర అధ్యయనం చేపట్టాలని క్యాబినెట్ నిర్ణయించింది. ప్రభుత్వంపై దుష్ప్రచారానికి తెగబడుతున్న హ్యాండ్లర్లను గుర్తించే సాంకేతిక శిక్షణను పోలీసులకు ఇప్పించాలని, సైబర్ నేరాలపై విషయ పరిజ్ఞానం కలిగినవారిని పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమించాలని తీర్మానించింది. అవసరమైతే సైబర్ నిపుణులతో పోలీసులు సమన్వయం చేసుకునేలా ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పాలని యోచించింది. మహిళలు, బాలికలపై వేధింపుల నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేయాలని కూడా నిర్ణయించింది. ఈమేరకు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాల వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్యాబినెట్‌లో సోషల్ మీడియాపైనే అధిక చర్చ జరిగిందని తెలిపారు. “సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, వ్యక్తిత్వ హననం, అసభ్యకర పోస్టులు, ద్వేషపూరిత వ్యాఖ్యలను.. ప్రజాస్వామ్య విలువలకు, సామాజిక సామరస్యానికి తీవ్రమైన ముప్పుగా పరిగణించాలి. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలేగానీ, వ్యక్తిగతంగా కాదు. ఈ అంశంపై పోలీస్ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించాం. ముఖ్యంగా మహిళలు, బాలికలు, మైనర్లపై సోషల్ మీడియా ద్వారా అవమానకరమైనప్రచారం, అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని ప్రభుత్వం అత్యంత తీవ్రంగా

4లో

## మేడిపల్లి డివిజన్ అధ్యక్షుడి గా తుంగతుర్తి రవి

అభినందించిన మేడిపల్లి ప్రెస్ క్లబ్





**మేడిపల్లి /జూలై 10 /వన్ నేషన్:** మేడిపల్లి డివిజన్ 9వ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడిగా తుంగ తుర్తి రవి నియమితులైన సందర్భంగా, మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు రవిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవి మాట్లా డుతూ, గత కొంతకాలంగా పాత్రికేయులు తనకు అంది స్తున్న సహకారానికి కృతజ్ఞత లు తెలిపారు. తన ఎదుగుద లలో పాత్రికేయుల పాత్ర ఎంతో ఉందని, అందుకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రె స్ పార్టీని క్షేత్రస్థాయిలో మరిం త పటిష్టం చేసేందుకు, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వా మిని అవుతూ నిరంతరం శ్రమిస్తా నని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భం గా రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జే హెచ్- 143 సభ్యులు సోమయ్య, నాగభూషణ్ చారి, కిషోర్, నవీన్ కుమార్, రఘు, బ్రహ్మం మల్లేష్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## ఏపీ-కొరియా భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం

- పెట్టుబడిదారులతో శాశ్వత భాగస్వామ్య నిర్మాణమే లక్ష్యం - కొరియాతో ఏపీది విజయవంతమైన భాగస్వామ్యం - సియోల్‌లో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో లోకేశ్ - పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం.. సానుకూల స్పందన '

**అమరావతి, జులై 10 (వన్‌నేషన్):** ఆంధ్రప్రదేశ్-కొరియా భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోందని ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి లోకేశ్ అన్నారు. దక్షిణకొరియా పర్యటనలో ఉన్న ఆయన ఆరో రోజు శుక్రవారం సియోల్‌లో సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. పెట్టుబడిదారులతో శాశ్వత భాగస్వామ్యం నిర్మించడమే తమ లక్ష్యమని అన్నారు. ఏపీపై విశ్వాసంతోనే కియ మోటార్స్ పెట్టుబడులు పెట్టిందని పేర్కొన్నారు. కొరియా మ్యానుఫ్యాక్చరింగ్, లాజిస్టిక్స్, గేట్‌వేగా ఏపీని తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో కొరియా కంపెనీలు భాగస్వామ్యం కావాలని కోరారు. కొరియాతో ఏపీది విజయవంతమైన భాగస్వామ్యమని అన్నారు. కొరియాలో తన మిత్రుడొకరు 'పల్లి పల్లి మంత్రి' అంటూ చేసిన వ్యాఖ్యను పెద్ద ప్రశంసగా భావిస్తున్నానని

2లో


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్, జులై 10 (వన్ నేషన్):** మహేశ్వరం నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సు కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇమిగ్రేషన్ ఫారాలు, ఓటరు జాబితా ప్రక్రియ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి దశను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదయ్యేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐచ్చితం శ్రీధర్, పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, జిల్లేల కృష్ణారెడ్డి, మురుకుంట్ల అరవింద్, అర్కల భూపాల్ రెడ్డి, నాగేష్, అర్కల కామేష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## హిందూ అమ్మాయిల గల్లంతు, సర్ ప్రక్రియ, రోహింగ్యాల అంశాలపై

# సిపికి వినతిపత్రం అందజేసిన శ్రీరాములు అందెల



**బాలాపూర్, జులై 10 (వన్ నేషన్):** మహేశ్వరం నియోజకవర్గంలో సర్ ప్రక్రియ, అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు మరియు నియోజకవర్గ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హిందూ అమ్మాయిల గల్లంత కేసుల అంశాలపై రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు నిరంజన్ యాదవ్ తో కలిసి మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హైదరాబాద్ సిపి సజ్జనర్ ని బంజారాహిల్స్ లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సమస్యాత్మక బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో భాగంగా బీఎల్ఓలు, బీఎల్ఏలకు తగిన భద్రత కల్పించి ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల స్థావరాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని సీపీకి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హిందూ యువతుల గల్లంతుకు సంబంధించి కేసులు నమోదయ్యాయని, ఈ కేసులపై వేగవంతమైన మరియు సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని సీపీని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీయే : కోలను శంకర్ రెడ్డి



**బాలాపూర్, జులై 10 (వన్ నేషన్):** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని రాజకీయ కుట్రలు పన్నినా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ విజయాన్ని అడ్డుకోలేవని బీజేపీ రాష్ట్ర సహకార విభాగం కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అప్పులు, ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తోందని కొనియాడారు. ప్రజల విశ్వాసం బీజేపీపైనే ఉందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు కాలం చెల్లిందని కోలన్ శంకర్ రెడ్డి అన్నారు.

# ఏపీ-కొరియా భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం

(1వ పేజీ తరువాయి)

పేర్కొన్నారు. 'పల్లి పల్లి' అంటే .. త్వరత్వరగా, వేగంగా అని అర్థమని వివరించారు. కొరియా భాగస్వామ్యంతో పూర్తిస్థాయి ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్ నిర్మించడమే తమ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నాయని చెప్పారు. ఏటా 21 బిలియన్ డాలర్ల వస్తు రవాణా చేయడం ఏపీ సామర్థ్యమని చెప్పారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీసు వేగవంతంగా ఆమోదించడమే ఏపీ విధానమని లోకేశ్ చెప్పారు.

# జనసేన పార్టీలో చేరిన అడ్వకేట్ రవి వర్మ



**హైదరాబాద్, జులై 10 (వన్‌నేషన్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ వెర్టెక్స్ ప్రైమ్ కు చెందిన న్యాయవాది రవి వర్మ, శుక్రవారం జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సమక్షంలో హైదరాబాద్‌లో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాసేవ, పారదర్శక పాలన, రాజ్యాంగ విలువల పరిరక్షణ, యువత సాధికారత వంటి అంశాల్లో జనసేన పార్టీ అవలంబిస్తున్న విధానాలు తనను ఆకర్షించాయని తెలిపారు. తెలంగాణలో పార్టీ అభివృద్ధికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని, సమాజాభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ వేదికగా చురుకుగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రామ్ తాళ్లూరి, చేరికల కమిటీ సభ్యులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, డా. గడల శ్రీనివాస్, ప్రజీత్ గౌడ్, తనీష్, సీనియర్ నాయకులు రాజ లింగం, రామ కృష్ణ, సాగర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు రవి వర్మకు స్వాగతం పలికి, పార్టీ బలోపేతానికి ఆయన సేవలు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రియా శరణ్ చేతుల మీదుగా

# 'మందిర బై మనేపల్లి' షోరూమ్‌ల ప్రారంభం




**హైదరాబాద్, జులై 10 (వన్‌నేషన్):** ప్రముఖ నటి శ్రియా శరణ్ చేతుల మీదుగా మనేపల్లి గ్రూప్ శ్రీ నూతన ప్రీమియం సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ 'మందిర బై మనేపల్లి'కు చెందిన రెండు భారీ షోరూమ్‌లు పంజాగుట్ట, ఏఎస్‌రావు నగర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి.

136 ఏళ్ల విశ్వాసం, వారసత్వానికి ప్రతీకగా నిలిచిన మనేపల్లి గ్రూప్, ఈ బ్రాండ్ ద్వారా 6,000కు పైగా ప్రత్యేక సిల్వర్ జ్యువెలరీ డిజైన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. పెళ్లి నగలు, టెంపుల్ జ్యువెలరీ, నక్షి, కుందన్, పచ్చి, యాంటిక్, ఆధునిక డిజైన్లతో కూడిన విస్తృత కలెక్షన్‌ను వినియోగదారులకు అందిస్తోంది.

పంజాగుట్టలోని 12 వేల చదరపు అడుగుల ఫ్యాక్టరీ అవుట్‌లెట్‌లో రిటైల్‌తో పాటు హోల్‌సేల్, బీ2బీ సేవలు అందుబాటులో ఉండగా, మహిళా పారిశ్రామికవేత్తలకు ఫ్రాంచైజీ, వ్యాపార భాగస్వామ్య అవకాశాలు కల్పించనున్నట్లు సంస్థ తెలిపింది. ఏఎస్‌రావు నగర్ షోరూమ్‌ను ప్రత్యేక బ్రైడల్ జ్యువెలరీ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దారు.

ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్లు గౌరవ్ కృష్ణ మనేపల్లి, వంశీ కృష్ణ మనేపల్లి మాట్లాడుతూ, సంప్రదాయం, నాణ్యత, ఆధునిక డిజైన్లు, అందుబాటు ధరలతో ప్రీమియం సిల్వర్ జ్యువెలరీని వినియోగదారులకు చేరువ చేయడమే 'మందిర' లక్ష్యమని తెలిపారు. త్వరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా మరిన్ని షోరూమ్‌లు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

## 14న జరగబోయే ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలో షిప్

# 16వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయండి




**ఎల్బీనగర్/వన్ నేషన్ :** దేవుని పరిశుద్ధ నామానికి మహిమ కలుగును గాక ప్రభువు రక్షకుడు ఏసు క్రీస్తు నామమున శుభవందనాలు ఎల్బీనగర్ ప్రాంతంలో ఉన్న దైవ సేవకులు అందరికీ ఆహ్వానం ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలో షిప్ 16వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 14వ తేదీన చౌటుప్పల్ లోని లింగారెడ్డిగూడెం బైబిల్ మిషన్ ఆశ్రయపురంలో నిర్వహిస్తున్నట్లు ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్చ్ బిషప్ ఎం.ఎస్ దయానంద్ శుక్రవారం నాడు తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు ఇక్కడ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏర్పాటు చేసామని కానీ ఈసారి మంచి హోలీ ప్లేస్ చౌటుప్పల్ ఆశ్రయపురంలో ఒక విహారయాత్ర లాగా వన భోజనం లాగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో అతిరథ మహారథులు కుటుంబ సమేతంగా ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఒక్క ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ కుటుంబులే కాక ఇతర ఫెలోషిప్ పాస్టర్స్ కుటుంబ సభ్యులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. సమయం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుందని అన్నారు. మరిన్ని వివరాల కొరకు 9652244492, 9700411030, 949143 7668, 8341191199 నెంబర్లకు సంప్రదించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రెవరెండ్ డివి ప్రభుదాస్ పాల్గొన్నారు.

## గ్లోబల్ జీనియస్ కళాశాలలో
# కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- వెంటనే చర్యలు తీసుకోవాలి, లేనిపక్షంలో కళాశాల అనుమతిని రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ**



**ఎమ్మిగనూరు, జులై 10 (వన్ నేషన్):** గ్లోబల్ జీనియస్ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ ఎమ్మిగనూరు పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు వినోద్, ఉపాధ్యక్షులు వినయ్, సహాయ కార్యదర్శి యశ్వంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్లోబల్ జీనియస్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల రెవెన్యూ అధికారి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూమ్ లు లేకపోవడం, ఉన్న బాత్రూమ్‌లలో నీటి సౌకర్యం లేకపోవడం, బాత్రూమ్‌లు తరగతి గదుల్లో సరైన వెంటిలేషన్ లేకపోవడం, తరగతి గదులు విద్యార్థులకు అనుకూలంగా లేకపోవడం వంటి సమస్యల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యలను గతంలోనే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందువల్లే ఎంఆర్వో గారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మండల రెవెన్యూ అధికారి సమస్యపై సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ అంశంపై అధికారులు గట్టిగా స్పందించి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా బాత్రూమ్‌లు, తాగునీటి సౌకర్యం, వెంటిలేషన్, పరిశుభ్రత, తరగతి గదుల సదుపాయాలను వెంటనే కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ బస్టాండ్ ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే బివి

**-మున్సిపల్ కార్యలయంలో ఎమ్మెల్యే బివి సమీక్షా సమావేశం**



**ఎమ్మిగనూరు, జులై 10 (వన్ నేషన్):** ఆర్టీసీ బస్టాండ్ ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏపీఎస్ ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ (ఆర్ ఎం) ఎమ్మిగనూరు డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, పట్టణ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు తో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మిగనూరు బస్టాండ్ అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, కొత్త బస్సుల ఏర్పాటు, రూటింగ్ వ్యవస్థ బలోపేతం, పట్టణ ట్రాఫిక్ నియంత్రణ, రహదారుల నిర్వహణ మరియు రోడ్డు భద్రత వంటి అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డిచర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన మరియు సకాలంలో రవాణా సేవలు



అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

అనంతరం ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, ఆటో పార్కింగ్, క్యాంటీన్ నిర్వహణ, ప్రయాణికుల నిరీక్షణ ప్రాంతాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను తనిఖీ చేసి, లోపాలను వెంటనే సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ ప్రజలకు మరింత పరిశుభ్రత వాతావరణంలో సురక్షితమైన, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన రవాణా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులు కల్పించి, ఎమ్మిగనూరు బస్టాండ్‌ను ఆదర్శవంతమైన ప్రజా రవాణా కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్, ఎమ్మిగనూరు డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, పట్టణ గ్రామీణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఈసారి 117 సీట్లు..

(1వ పేజీ తరువాయి)

డీలిమిటేషన్ బిల్లును ఆమోదించుకొనే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నా యని, అనంతర పరిణామాలకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసకు గుండు సున్నా వస్తుందని చేవెళ్ల వేదికగా చెప్పానని, అదే జరిగిందని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో 2/3 పంచాయతీలు, మున్సిపల్ ఎన్నికల్లో 85-90 శాతం గెలుస్తామని చెప్పి, నిలబెట్టుకున్నామని ప్రస్తావించారు. వరుస విజయాలతో పాపాల బైరవుడిని ఫాంహౌస్‌లో బంధించామని, పశు పతికి విముక్తి లేదని వ్యాఖ్యానించారు. నాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అంటే నేడు ఉత్తమ్, భట్టి, తుమ్మల కలిసి వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇచ్చారని, చివరి గింజ వరకు కొన్నారని చెప్పారు. ఆరు నూరైనా రైతు భరోసా నిధులివ్వాలని తుమ్మల పట్టుబట్టి భట్టితో నిధులు వేయించుకున్నారని అన్నారు. పోయిన సంవత్సరం లాగానే ఈ జూన్‌లో కూడా 9 వేల కోట్లు 9 రోజుల్లో రైతు భరోసా కింద వేశామన్నారు. రైతు బీమా, రుణమాఫీ, గిట్టుబాటు ధర, ఉచిత కరెంటు, పంట నష్టం పరిహారం సహా రైతులకు 30 నెలల్లో 1.70 లక్షల కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తమదేనని చెప్పారు.

# దళిత క్రైస్తవుల ఎస్సీ హోదాకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలి

**కదిరికోట ఆదెన్న**



**ఎమ్మిగనూరు, జులై 10 (వన్ నేషన్):** ఈ 20 నుండి వచ్చే నెల 13 వరకు జరుగు పార్లమెంట్ వర్షాకాలపు సమావేశాలలో దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కొనసాగించేలా బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా పోరాట సంఘం భాగస్వాములైన దళిత ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో సీట్లు పెంపుకై నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు ఆమోదం కై 131 వ రాజ్యాంగ సవరణ కోసం బిల్లు ప్రవేశపెడుతున్నప్పుడు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం 132 వ రాజ్యాంగ సవరణ చేస్తే తప్పేమిటని ప్రశ్నించారు. 1956 లో సిక్కు మతం లోని దళితులకు, 1990 లో బౌద్ధమతంలోని దళితులకు ఎస్సీ హోదా కల్పించినప్పుడు క్రైస్తవ మతం మారిన దళితులు ఏ పాపం చేశారని ఆవేదన చెందారు. 4 శాతం ఉన్న అగ్రకులాలు మతం మారిన అగ్రకులాలు ఈ బీసీ, ఈ డబ్ల్యూ ఎస్ కింద 10 శాతం రిజర్వేషన్లను విద్యా,ఉద్యోగ రంగాలలో పొందుతున్నప్పుడు దళితులకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లలో మతంతో సంబంధం లేకుండా అనుభవించుకుంటామంటే కేవలం క్రైస్తవ మతాన్ని స్వీకరించినందుకు మాత్రమే నిరాకరించడం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధం అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ...2009 లో కాంగ్రెస్, 2019 లో టీడీపి,2023 లో వైసీపీ ఏకగ్రీవంగా అసెంబ్లీ తీర్మానాలు చేసి కేంద్రానికి నివేదించాయని తెలిపారు. ఎస్సీలకు మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం,మత స్వాతంత్ర్యపు హక్కులను సూచించే ఆర్టికల్ 14,15,25 లు ఎందుకు ఉన్నాయే అర్థం కావడం లేదని ఆవేదన చెందారు. కుల వ్యవస్థ ఉన్నంతకాలం సామాజిక గుర్తింపులో అంతరాలు,ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. కులం,కుల వివక్ష ఉన్నంతకాలం ఎస్సీ ఎస్టీ ఇతరులకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న, అనుభవిస్తున్న ఆకలి, అవమానాలు,పేదరికం,వివక్ష, అణచివేత,సామాజిక బహిష్కరణలను దృష్టిలో పెట్టుకొని జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్ కేంద్రానికి సానుకూలంగా నివేదికలు సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, బేడ,బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఎర్రకోట సంకుల మహాలింగప్ప, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ప్రధాన కార్యదర్శి సప్పోగు తిమ్మన్న, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం.ఈ.ఎఫ్ ) తాలూకా కన్వీనర్ ఆవుల హంపయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రాజు, సీనియర్ దళిత నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, గుడికల్ స్వామి దాసు, కనకవీడు రాజు, కెవిపిఎస్ నాయకులు సుమాల అంతోని, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల రాజు, గుంటెప్ప, సోగనూరు రాముడు,పెద్దకడబూరు మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు కంబళదిన్నె రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టాలి: ఎస్ఎఫ్ఐ

**రామన్నపేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**



**యాదాద్రి జిల్లా: రామన్నపేట జూలై 10 (వన్ నేషన్) :** ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ రామన్నపేట మండలంలో విజయవంతమైంది. మండలంలోని పలు గ్రామాల్లో



విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులను బహిష్కరించి బంద్‌కు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో తగిన ఉపాధ్యాయుల నియామకం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, డిజిటల్ బోధన వంటి అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ప్రభుత్వం విరమించుకొని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. మండలంలో ఎస్ఎఫ్ఐ బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు పెద్ది అక్షిత, మండల నాయకులు పిట్టల నవీన్, తుర్కపల్లి లోకేష్, బూడిద ఆదిత్య, అప్పం అభిరుప్, నవదీప్, భూక్య సంతోష్,లోకేష్ శివమణి,నాగటి,చందు, నరేష్, జస్వంత్, సంజయ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### బార్బర్ షాప్ ఉన్న ప్రతి నాయిబ్రాహ్మణుడికి

# 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు

**హైదరాబాద్, జులై 10 (వన్‌నేషన్):** బార్బర్ షాప్ ఉన్న ప్రతి నాయిబ్రాహ్మణుడికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అమలు చేయాలి అని, బార్బర్ షాపులు వారు వినియోగించుకున్న విద్యుత్తులో 200 యూనిట్లు మినహాయించి మిగిలిన యూనిట్లకు బిల్లు కట్టించుకోవాలని ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, ప్రతినిధి వర్గం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





వారిని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేయడమైనది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందిస్తూ విద్యుత్ శాఖ సీఎం డి తో ఉన్నత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి బార్బర్ షాప్ ఉన్న ప్రతి నాయి బ్రాహ్మణుడికి 200 యూనిట్లు పై బడి వాడిన యూనిట్స్ కి మాత్రమే బిల్లులు వెయ్యాలని ఆదేశించటమైనది. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి బార్బర్ షాప్ వారికి ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇవ్వటమైనది. ఒంగోలులో పట్టపగలు అకారణంగా నాయిబ్రాహ్మణ క్షవరవృత్తిదారుడైన గరిటపల్లి మహేంద్ర హత్య కేసు లో కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం 20లక్షలు ఎక్స్‌గ్రేషియా గృహ సదుపాయము,ఒకరికి ఉపాధి సౌకర్యం మరియు 2ఎకరాల భూమిని కల్పించాలని జేపీసీ ప్రతినిధులు వినతిపత్రం ఇవ్వగా గుడివాడ మ్మెల్యే తో మాట్లాడి టిట్ కో గృహాన్ని ఏర్పాటు చేస్తామని, బిసి మంత్రి ఎస్ సభితా వారికి ఎక్స్ గ్రేషియా విషయం లొ సిఫార్స్ చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జేపీసీ ప్రతినిధి వర్గం మంత్రి వారికి శాలువా తొ చిరు సత్కారం చేయటమైనది. మంత్రివర్యులను కలసిన వారిలో నాయిబ్రాహ్మణ జేపీసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కనుమర్ల రంగ స్వామి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు టి దుర్గా రావు గుంటూరు అర్బన్ జేపీసీ ఉపాధ్యక్షులు మున్నంగి ఎస్ వి సుబ్బారావు ఈసీ మెంబర్ కె శ్రీనివాసులు తదితరులు వున్నారు.

# ప్రతిభకు అంగవైకల్యం అడ్డు కాదని మరోసారి రుజువు చేసిన చిన్నారి గొండగన్ల సాయి కావ్య

### - యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు అందుకున్న సాయి కావ్య -

### ఆనందభాష్పాలతో ఉబ్బితబ్బి పైన తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు శ్రోతలు

**హైదరాబాద్, జులై 10 (వన్‌నేషన్):** హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్ కళాభారతిలో గురువారం జరిగిన సంగీత విభావరి కార్యక్రమంలో భాగంగా రాగ సుధా కావ్య ఈవెంట్స్ ఆర్గనైజర్ సంతోష్ గారి ఆధ్వర్యంలో, మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఏడు గంటల వరకు యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ వారి పర్యవేక్షణలో చిన్నారి సాయి కావ్య 50 పాటలు ఐదు గంటలపాటు ఐదు మంది సహ




గాయకులతో ఐదు భాషలలో అనే కాన్సెప్ట్ తో తెలుగు, ఇంగ్లీష్ ,హిందీ, మలయాళం ,తమిళ్ ,భాషలలో ఏకధాటిగా 5 గంటల పాటు 50 పాటలు పాడి యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డింగ్ సాధించి ,భవిష్యత్ తరాల్లో ఒక మంచి ఆదర్శవంతమైన విద్యార్థిగా నిలిచారు. యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ చైర్మన్ రవివర్మ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో అన్ని అవయవాలు సరిగ్గా ఉన్నవారు సాధించలేని రికార్డును చిన్నారి సాయి కావ్య ఎంతో మనోధైర్యంతో తనకు కళ్ళు కనిపించకపోయినప్పటికీ లిరిక్స్ ని తన మెదడులో నిక్షిప్తం చేసుకొని మ్యూజిక్ అనుగుణంగా పాడడం చాలా గొప్ప విషయమని తెలియజేశారు ముఖ్యంగా ఇలాంటి పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ తెలంగాణ చీఫ్ కోఆర్డినేటర్ లావణ్య మాట్లాడుతూ ఇలాంటి ప్రతిభావంతులైన పిల్లలను కన్నా తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు సాయ కావ్య కు అభినందనలు తెలిపారు.

రాగ సుధా కావ్య ఈవెంట్ ఆర్గనైజర్ సంతోష్ మాట్లాడుతూ మా కుమార్తె ఈ ఘనత సాధించడం ఎంతో సంతోషంగానే గర్వంగాను ఉందని ముందు ముందు రోజుల్లో ఇంకా పెద్దల సహాయ సహకారాలు అందిస్తే ఎన్నో అవార్డులు రివార్డులు అందుకుంటుందని ఈ ఘనతకు సహాయ సహకారాలు అందించిన యూనివర్స్ చైర్మన్ రవి వర్మ కు వారి ప్యానల్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయని గాయకులతో పాటు ప్యానల్ సభ్యులు రణధీర్ ,చంద్రశేఖర్, గంగాధర్ రెడ్డి ,లక్ష్మీరెడ్డి ,అపర్ణ ,ఉమాదేవి, చీఫ్ అడ్వైజర్ కుమారస్వామి కుటుంబ సభ్యులు కమలపల్లి శ్రీనివాస్ ,కలవాడ వీరేందర్, మహేశ్వరి కళ్యాణి ఇంకా ప్రేక్షకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కోస మెరుపుగా స్వర శ్రీ డాక్టర్ కొండలరావు యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ గ్రహీత చిన్నారి సాయి కావ్య కలసి ఆలపించిన హిందీ యుగల గీతం నజర్ కి సామునే పాటకు ప్రేక్షకుల చప్పట్లతో హాలు మొత్తం మారుమ్రోగింది.

# ఎంపీ ల్యాడ్స్ పనులను ఏడాదిలోపు పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి

**రంగారెడ్డి జిల్లా, జులై 10 (వన్‌నేషన్):** జిల్లాలో ఎంపీ స్థానిక ప్రాంతాల అభివృద్ధి నిధి (MPLADS) పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి అధికారులను ఆదేశించారు. ప్రతి పనిని సమగ్ర ప్రణాళికతో అమలు చేస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఎంపీ ల్యాడ్స్ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎంపీ ల్యాడ్స్‌తో పాటు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో కూడా ప్రతి పనికి అవసరమైన అంశాలతో కూడిన చెక్‌లిస్ట్‌ను రూపొందించి, దశలవారీగా పరిశీలిస్తూ పనులు చేపట్టాలని తెలిపారు. పనుల ఆలస్యం వల్ల అంచనా వ్యయం పెరుగుతుందని పేర్కొంటూ, భూ వివాదాలు, యాజమాన్య సమస్యలు వంటి అంశాలను ముందుగానే గుర్తించి ఫీజిబిలిటీ నివేదికల్లో పొందుపరచాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ పనులకు సంబంధించిన అంచనాలను (జుర్‌ఆమ్ఫ్‌వం) 15 రోజుల్లోగా సిద్ధం చేసి సమర్పించాలని, ముఖ్యంగా జీహెచ్‌ఎంసీ, మున్సిపల్ ప్రాంతాల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల అమలులో స్థలం లేదా అంచనా వ్యయంలో మార్పులు అవసరమైతే జిల్లా కలెక్టర్ అనుమతి పొందిన అనంతరమే అమలు చేయాలని స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల కోసం మంజూరైన పనులను ఆయా ప్రాంతాల్లోనే చేపట్టాలని, నాణ్యత నియంత్రణ (ుజ) నివేదికల్లో సూచించిన లోపాలను వెంటనే సరిదిద్ది, అవసరమైన రికవరీలు, డిడక్షన్లు చేపట్టాలని తెలిపారు. లేనిపక్షంలో ఆడిట్ అభ్యంతరాలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రతి పనికి ప్రారంభ దశ, మధ్యంతర దశ, పూర్తయిన అనంతరం అనే మూడు దశల్లో జియో ట్యాగింగ్ ఫొటోగ్రాఫ్‌లు తప్పనిసరిగా




నమోదు చేయాలని, పూర్తయిన పనులకు అసెట్ హ్యాండోవర్ సర్టిఫికెట్లు జారీ చేసి సంబంధిత రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పూర్తయిన పనుల వివరాలను వెంటనే సంబంధిత వ-సాక్షి పోర్టల్‌లో నవీకరించాలని ఆదేశించారు.

అనధికార కాలనీలు లేదా ప్రభుత్వ యాజమాన్యం నిర్ధారణ కాని భూముల్లో పనులను ప్రతిపాదించవద్దని, భూమి యాజమాన్యాన్ని ముందుగానే చట్టబద్ధంగా నిర్ధారించుకోవాలని తెలిపారు. కాంట్రాక్టర్లపై పూర్తిగా ఆధారపడకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది స్వయంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ పనుల నాణ్యతను పర్యవేక్షించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 148 ఎంపీ ల్యాడ్స్ పనులను నెల రోజుల్లో గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. ముఖ్యంగా 16వ, 17వ రాజ్యసభ సభ్యుల నిధులతో చేపట్టిన పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అమలు సాధ్యం కాని పనులకు రద్దు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఫీజిబిలిటీ నివేదికలు, లైన్ ఎస్టిమేట్లను 15 రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా సీడీపీ, SDF, ఎంపీ ల్యాడ్స్, డీఎంఎఫ్‌టీ, జదీఖీ తదితర అభివృద్ధి పథకాల అమలుపై కూడా ఇదే తరహా సమీక్షలు నిర్వహించి, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఓ సౌమ్య, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, వివిధ అమలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చట్టంతో కట్టడి

(1వ పేజీ తరువాయి)

పరిగణిస్తోంది. ప్రజాప్రతినిధులు, మంత్రులు, ప్రజాజీవితంలో ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దుష్ప్రచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించబోదు. అవసరమైతే నేరస్థులను చట్టపరంగా జైలుకు పంపే చర్యలు కూడా తీసుకోవాలని క్యాబినెట్ నిర్ణయించింది. స్వేచ్ఛాయుత భావ వ్యక్తీకరణను ప్రభుత్వం గౌరవిస్తుంది. కానీ స్వేచ్ఛ పేరుతో అసత్యప్రచారం చేయడం, మహిళల గౌరవాన్ని దెబ్బతీయడం చేస్తామంటే మాత్రం సహించరాదని క్యాబినెట్ నిర్ణయించింది" అని మంత్రి వివరించారు. ఎన్ఐఏ కేసుల విచారణ కోసం విశాఖలో జిల్లా, సెషన్స్ జడ్జి స్థాయిలో ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం. రాష్ట్రంలో 20 ఎన్ఐఏ కేసులు పెండింగ్‌లో ఉండగా, అందులో 19 కేసులు విశాఖపట్నంలోనే ఉన్నాయి. దీంతో అక్కడ ప్రత్యేక కోర్టు ఏర్పాటుచేసిన కేసులను వేగంగా పరిష్కరించాలని క్యాబినెట్ నిర్ణయం. హైకోర్టులో జిల్లా న్యాయమూర్తి స్థాయికి సమానమైన, రెగ్యులర్ ప్రాతిపదికన రిజిస్ట్రార్ (కోర్టు కేస్ అండ్ మేనేజ్మెంట్) పోస్టు సృష్టికి మంత్రి మండలి ఆమోదం.




Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**